క్కలకు భుజాలకున్ విసరఁగా నల్లువైపుల స్రుక్కియున్నయా
జలజపత్రయుగంబుఁ దప్పుటుఁ సందులె చెప్పుఁ గృశాంగితాపమున్.

మఱియును,

మ. పరితాపంపు భరమ్ముచే నొగులుచున్ సజ్యామృతిశ్రీపాలిఁ గ్లని
ర్ఝరశాల్యము మండలంబులు వహింపంజాలుచండంబుగా,
నుగమందున్నపిశాలపక్ష్మపళి మున్ముక్తి సేదమై భావను
ర్ఝరియై మన్మథతాప మూఁగతి వహింపంజాల దావంతయున్.

విదూ——(నాట్యముచే మృణాళికను గ్రహించి) వయస్యా! ఆమెపీనస్తనములబరువుచే వాడినమృణాళహారము మఱియొకటి యిదిగో! పరికింపుము.

రాజు——(గ్రహించి, వక్షమ్మునందు నిడుకొని) ఓ జడప్రకృతీ!

గీ. ఆమెకుచకుంభయుగళిమధ్యమునఁ బడుటఁ
జాల వసివాడితివి కటు మృణాళిసరమ!
తద్దయును సూక్ష్మమైనసీకంతువునకె
యెడము లేకుండె నచట, నీ కెటులు పాడము?

సుసంగత——(తనలో) అయ్యో! కష్టము. అయ్యో! కష్టము. అధికానురాగమున నపహృతచిత్తుండై ప్రభువు, అసంబద్ధముగ నాలోచించుచున్నాఁడు. ఈమీఁదట, నూరకుండరాదు కాని, (పైకి) సఖీ! ఎవనికొఱకై నీవు వచ్చితివో, ఆతఁ డిచటనే యున్నాఁడు.

సాగరిక——(అసూయతో) నేను వచ్చినది యెవనికొఱకు?

సుసంగత——(నవ్వి) ఓసీ, అన్యశంకినీ! చిత్రఫలకముకొఱకా? అయినను, నిదిగో, పుచ్చుకొనుము.

సాగరిక——(రోషముతో) ఇట్టినీమాటల నర్థముచేసికొనుటకు నేను చతురను గాను. కావున, మఱియొకచోటికిఁ బోయెదను.

(అని వెళ్ళఁబోవును)

